# వన్సపానెటైమ్...

వన్సపానె టైమ్ [అనగనగా] ఒకప్పుడు మా "హీ" గారు ఇహ్హిహీ అంటూ "నీకు గ్రామ ఫోన్‌కీ టెలిఫోన్‌కీ తేడా తెల్సా." అని నన్ను చెట్లంతదాన్ని (నేను చెట్టంత వుండననుకోదడి. మరి తెలుగులో అలా తగలడింది. మెసేజి) పట్టుకుని వేళాకోళమాడారు. ఆల్‌రైట్ పదండి సాయంత్రం తోట్లోకి అక్కడ మీ డిసీజ్ కుదురుస్తాను అని చిన్న శపథంలాటిది చేశాను. ఎక్కడైనా బావగాని వంగతోట్లో బావ కాదన్నారు కదా అని ముందు వంగతోట్లోకి తీసికెళ్ళాను. "అరె యిక్కడ వంకాయ చెట్లు వేశారే" అని మావారు ఆశ్చర్యపోయారు. ఇది వంగ తోట కాదు టమాటో తోట అన్నాను. "హ్హా ఐసీ" అన్నారు కళ్ళ జోడు సర్దుకుంటూ, మరి టమాటో తోట అన్నావు కదా టమాటో చెట్లకి వంకాయలు కాస్తయా అని అడిగారు. టమోటో చెట్ల కి వంకాయలు కాస్తాయి. యీ మాత్రం మీకు తెలీదా అని సీరియస్‌గానే అన్నాను. "హ్హా ఐసీ" అని మళ్ళీ కళ్ళజోడు సర్దుకున్నారు. పచ్చి మిరప మళ్ళ కేసి వెళ్ళాం "వేమిటి" అన్నారు. పరిగ్నానుంచి అప్పుడే దిగొచ్చినట్లు. ఇది తులసి వనం అన్నాను. "మరైతే పచ్చిమిరపకాయలున్నట్లున్నాయ్" అన్నారు. మర్చిపోయారులాగుంది. మరి తులసి చెట్లుకే కదా పచ్చి మిరపకాయలు కాసేది అన్నాను. "హ్హా ఐసీ" అని ఇంగ్లీషు నవ్వు

అప్పుడు గోంగూర మొక్కలున్న మళ్ళకేసి వెళ్ళాము. ఇవేమిటి? ఈ ఆకులెందుకు? అన్నారు. మీ కంటె రెండాకు లెక్కువ తెలుసు నాకు అని రెండాకులు నములుతున్నాను.

ఇందాక టిఫిన్ చేశాముకదా మళ్ళీ యిప్పుడెందుకన్నారు. టిఫిన్ కాదు స్వామి, నోటితో చూసి చెప్పండి. కళ్ళతో కాదు అని కోప్పడ్డాను. కళ్ళతోకాదు అని కోప్పడ్డాను. నమిలి పుల్లగా వున్నాయ్ ఈ ఆకులు" అని మొహం అదోలా పెట్టారు. పొరుగింటి పుల్లకూర రుచి అన్నారు దీన్నిబట్టే- దీని పేరు చెప్పండి అన్నాను "ఇదా-యిది. టేమరిండ్‌కి మదరో సిస్టరో మదరినానో అయుంటుంది" అన్నారు. "ది సీజ్ గోంగుర



సార్" అని కళ్ళజోడు లాక్కున్నాను మళ్ళీ హ్హొ ఐసీ" అని అనకుండా "గోంగూరలో ఐరనుంటుందికదూ" అన్నారు మాస్టర్‌ఫ్ విటమిన్సు లాగ. అవును వుంటుంది మేము గరిటలు, అట్లకాడలు, వూచలు, తీగలు అన్నీ గోంగూరలోని ఐరన్‌తో చేయించుకుంటాము. మీరు ఐరన్ సేఫ్ ఓటి చేయించుకోండి." అన్నాను.

"తోటకూర మొక్కల్ని చూస్తారా" అని అడిగాను.

"అందులో ఏముంటుంది?" అన్నారు వెనకటికి ఉపనిషత్తుల్లో ప్రశ్నలడిగే ఘటంలా. "గోగోల్డుంటుంది. మీరు నాకు నెక్లెసులూ, గాజులూ గట్రా చేయించొచ్చు" అని నాకు నగలు చేయించే అవసరం

ఒహటుంది సుమా అని జాగ్రత్తగా హెచ్చరించాను. సమయంలో సమయం, సందడ్లో సదేమిమ్యా అన్నట్లు. "కోతలు పూడ్పులూ వరినాట్లు, కలుపుతీత, నీరు పెట్టడం అంటే మీకు తెల్సా? అన్నాను. ఐ డోంట్నో అన్నారు. "మరి అన్నం ఎలా తింటున్నారండీ, మీ కంచంలోకి అన్నం ఎలా వస్తుందో మీకు తెలీదు గదా" అని మోచేతి మీద గోకాను. అవున్సరేననుకో. ప్రతీది దాకు తెలవాలంటావా అని నాన్నారు. దేవుడు వానుస్తున్నారు కదా అని క్షమించి వదిలేశాను. తిక్క కుదిరింది రోకలి తలకు చుట్టమన్నారుగదా అని అప్పుడు చెప్తాను—వంకాయలు టమాటా చెట్లకు కాయవని. అది పచ్చిమిరప తోటేనని తులసి మొక్కకు పచ్చి మిరపకాయలు కాయవనీ ఎట్సెట్రా, అప్పుడాయన నానుస్తూ అవుననుకో—ఆ సంగతి నాకు తెల్సు కాని రోమ్ వొచ్చినప్పు రోమన్ లాగే నడుచుకోవాలి గదా. నువ్ చెప్పినది విని వూకొడ్తే సరిపోయే దానికి నీ ఫీలింగ్స్‌ని హర్ట్ చేయడ మెందుకని వూరుకున్నాను. అంతే—" అన్నారు. అబ్బ—నాకు చెడ్డసిగ్గేసేసింది. తుర్రుమని పారిపోయాను, పెద్ద మనుషులో ఆసికాలీవిటని తాత్కాలికంగా వంగ తోట వైరాగ్యం లాంటిది కలిగినప్పటికీ మావారికి మరదలైనా కజినైనా గోంగూరైనా నేనొక్కత్తెనే కదా, అన్నీ సరదాలూ నేనే తీర్చుకోవాలి... "చెలికాడ రమ్మని చేరు నన్నొక వేళ (ఎట్సెట్రా) మన్నించు నొకవేళ మరది యనుచు" అలా వేళాకోళలాడ్తే మీతో గాక ఎవర్తో అడాను యువార్ మె డింగ్ డాంగ్ బెల్ అండ్ ఐయామ్ యువర్ పుసీకాట్ నని సర్ది చెప్పేశాను.

అప్పుడప్పుడు మగాళ్ళు డన్స్‌లాగా వుంటేనే ఆడాళ్ళకి ప్రాణం హాయిగా వుంటుంది. ప్రతి సెకనూ తెలివిగా మాట్లాడి ప్రతి అంగుళం పవిత్రమైనట్లు కొల్చుకుని జీవించే మేధమేటీషన్స్‌తో వేగడం కష్టం. సోమరతన్నాని పొగుడుతూ బర్ట్రాండ్ రస్సెల్ అనే ఆయన "ఇన్‌ప్రైజ్ అఫ్ ఐడిల్ నెస్" అని వ్యాసాలు వ్రాసినట్లుమా వారు చెప్పారోసారి, "సోమరి పోతు టీగలు లేకపోతే రాణీ ఈగకు ఇంపార్టెన్సెలాగొస్తుంది? సోమరి

తనం నుంచే కొత్త ఆలోచన్లు పుట్టేది—వర్క్ మైండెడ్ బిజీ పురుషుల వల్ల సొసైటీకి చాలా హారం జరుగుతుంది. ఇరవై నాలుగ్గంటలో పన్నెండు గంటలు దేవుడెంమకు నిద్ర పొమ్మన్నాడు. దేవుడేం వెర్రి కుట్టా— నిద్రపోవడంటే ఓరకంగా చచ్చినట్టు చావకుండా పడుండటం. యాకిటివ్ ప్రపంచం నుంచి విత్‌డ్రా అయి కళ్లు మూసుకు పడుకోటం. నిద్రపోతున్నవాడు ఎవరికీ ఏ అపకారంచేయలేడు. వాడి ఒంటిమీద గుడ్డ సరిగా వుంటో లేదో వాడికే తెలీదు. (కాని నైట్‌డ్రెస్ అని మేలుకున్నాక అందరూ చూసి మెచ్చుకోడానికి కుట్టించుగుంటాడు. గుంపైతే నైట్‌గవున్స్ తొడుగుతుంది) ఈ నైట్‌డ్రెస్ అనేమాట వింటే నాకు కాడుపు చెక్కలయేలా నవ్వొస్తుటది. మేం రాత్రిళ్ళు దుస్తులు ధరించే వుంటాము సుమా అని లోకానికి చాటేందుకు ఎవరికి వారు పన్నిన వల సుమా దుస్తులు ధరించకపోవటం. ప్రకృతి దుస్తులు ధరించటం దానికి వికృతి. మేం ఎల్లప్పుడూ వికృతంగానే వుంటాము సుమా అని చాటి చెప్తారు నాగరిక్స్ దుస్తులు ధరించని సరిగా ధరించని బొమ్మలను న్యూడ్ పిక్చర్స్‌ను ఎందుకు మెచ్చుగుంటాం? తాచుపాముకీ ట్వింకిల్ నైలాన్ పంచీ కుట్టించండి: (కొందరు కుక్కలకి బ్లేజరు కోట్లు తొడుగుతారు.) పులికి చీర కడితే ఎలాగుంటుంది? సింహానికి బంగాళీలాల్చీ కళ్ళీపందా ఎవరైనా కుట్టించి తొడగ్గలరా? నేచరీలో ప్రతివస్తువూ ఒరిజనల్‌గా బ్యూటిఫుల్‌గా వుండిపోగలుతుంది. మనిషి నిద్ర పోతూంటే అందుకే ఎంతో అమాయకంగా, సహజంగా, అందంగా వున్నట్లు కనిపిస్తాడు. నిద్రపోయే ఆడాళ్ళకు డ్రెస్ అస్తవ్యస్తంగా తొలగించనుకోండి, చూసేవాళ్లకు నోట్లోంచి నీళ్ళు కారుతాయి స్లీపింగ్ బ్యూటీనని లేరే వుండరు. మనసంతా స్లీపింగ్ బ్యూటీసే కొందరు చచ్చిపోయిన వాళ్ళు నిద్రపోతున్నట్లుంటారు, కొందరు నిద్రపోయినవాళ్ళు చచ్చిపోయిన వాళ్లలాగుంటారు. శరీరాన్ని దిగంగరం గావుంపుకోవటం నాగరికత ఒప్పదు గనుక డ్రెస్ తప్పనిసరి మినిమండ్రెస్ వేసుకోవటం మంచి దేమోసనిపిస్తుంది. దేహాభిమానం లేకుండా వుండటం యిద్దరికే చెల్లుతుంది. విరాగులకు భోగులకు, అయితే లోకం కోసం ఎన్ని వేషాలు వేసినా ఎన్ని చీరలు విప్పినా కట్టినా అంతా

కాబ్లోకే ఎక్కువ గనుక మనసును దిగంబరంగా అట్టె ముసుగులు లేకుండా స్వచ్ఛంగా స్ఫటికంలా వుంచుకోవాలి. అదే జీనియస్‌కి మనకీ వుండే తేడా.

గొప్పవాళ్లంత సింపుల్‌టన్స్ లాగా ఇడియట్స్‌లాగా ఎందు కుంటారు? వాళ్ళకి స్వప్న రూపం జ్ఞానం వుండదు. త్రాచుపాముకి బువ్వ తినిపిస్తూ ఆడుకునే పసిపిల్లవాడిలాగుంటారు. జీనియస్సులు. [కాని వాళ్ళే కత్తుల సుబ్బారావులై పోతారు) కవులుగాని. సంగీత విద్వాంసులుకాని చిత్ర కారులుగాని ఎవరైనా కొంత మంది అసలు సరుకున్నవాళ్ళలా కని పించరు. బైతుల్లాగుండి లోకాన్ని బోల్తా కొట్టిస్తారు. ఎందుకూ పనికిరాని టప్పెన్స్‌గాళ్ళు మాత్రం హెచ్. ఈ హెచ్. ల్లాను, హెచ్ ఈ ల్లాను పోజులు పెడుతూంటారు.

అయితే యింత గ్రంథం ఎందుకు పెరిగిందంటే వంగతోటలోనే వాడిన మాటలకన్నిటికీ వూకొట్టి నాకొక గుణపాఠం నేర్పారు మాయింటి మహారాజా మావారు ప్యూడల్ లార్డ్ కారనుకోండి. నాస్తికులై తేసటుకు శ్రీవారు అనడం మానేసారా? పరువులూ దిళ్ళూ పందిరి మంచం బిరువా కల్చర్ అనిచెప్పి క్రిందపడుకోవడం లేదెవ్వరూ (లేకపోతేతప్ప) మహారాజు. రాజశ్రీ అన్నా చిరంజీవి సౌభాగ్యవతి అన్నా మీరు నన్ను తప్పుపట్టకూడదు. కొన్ని పిలుపులు. మర్యాదలు సరదాలు అలానే అట్టే పెట్టుకోవడల బెష్టు. సన్న బియ్యపన్నం, నేతిపోపులూ, బూరెలూ గారెలూ, అరిసెలూ అప్పడాలూ, మజ్జిగపులుసూ దప్పళ్ళం యివంటే ఎంతిష్టమో నాకు మావారిని మహరాజు అని పిల్చుకోవడం కూడా అంతే యిష్టం. నా చతురంబోధి పరీత భూవలయ ప్రణయమనో సామ్రాజ్యానికి ఏకైక లార్డ్—ఐయామ్ హిజ్ మాసర్సీ వాయిస్! బట్, నీకు గ్రామ ఫోన్‌కి టెలిఫోన్‌కి తేడా తెల్సా అని మావారు నన్ను వెక్కిరించబట్టి యింత గ్రథం పెరిగింది. ఎక్కడైనా బావగాని వంగతోట్లో బావగారు. ఆమాట నిజమే-మనం రాణీలా కబుర్లు చెప్పాలంటే మనపార్టనర్ పురుషోత్తముడు కాకతప్పదు. పురుష ద్వేషిణులు ఈ రహస్యమును గమనింతురుగాక! ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః!